క్లుప్తంగా

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగు రూరల్: గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శారద శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024–25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. డిసెంబర్ 18 నుంచి జనవరి 06 వరకు విద్యార్థులు రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఫిబ్రవరి 11న ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని అన్నారు. అవకాశాన్ని నాల్గవ తరగతి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

కాల్వ పూడికతీత పనులు



మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి–రుద్రారం అటవీ ప్రాతంలోని బొగ్గులవాగు ప్రాజెక్టు ప్రధాన కాల్వలో పూడికతీత పనులు మొదలు పెట్టినట్లు ఇరిగేష్ ఏఈ రాజేష్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ.. కలెక్టర్ ఫండ్ ద్వారా రూ. 4లక్షల వ్యయంతో పనులు చేపటుతున్నట్లు పేర్కొన్నారు. బొగ్గుల వాగు ప్రాజెక్టు నుంచి రుద్రారం పల్లెకుంట (7కిలోమీటర్ల) వరకు జేసీబీ సాయంతో పూడికతీతల పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

క్రీడా పోటీలు



మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ పాఠశాలలో శనివారం మండల స్థాయి ఇంటర్ స్కూల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మోడల్ స్కూల్, తాడిచర్ల, మల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు జెడ్పీటీసీ కొమల రాజిరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ వెంకటేష్, సర్పంచ్ స్వరూప, జంగిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



మొగుళ్లపల్లి: వికసిత భారతం సంకల్ప్ యాత్రలో భాగంగా మండలంలోని మొగుళ్లపల్లి, బంగ్లాపల్లి గ్రామాల్లో శనివారం డిజిటల్ వీడియో ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ధర్మారాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధికల్పన కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన రుణాలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతా ఉండాలి



మహాముత్తారం: ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఐలేష్ అన్నారు. శనివారం మండలంలోని పోలారం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మాట్లాడుతూ.. బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు సేవల గురించి ప్రజలకు వివరించారు. బ్యాంకు సిబ్బంది, స్థానిక సర్పంచ్ సరిత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'సమస్యలు పట్టించుకోని అధికారులు'

వెంకటాపురం(కె): జిల్లాల పునర్ విభజనతో ములుగు జిల్లాలో కలిసిన వెంకటాపురం, వాజేడు మండలాల సమస్యలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగు జిల్లా అధికారులు పట్టించుకోవటం లేదని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. వెంకటాపురం, వాజేడు మండలాల ప్రజలను ఓటు బ్యాంక్‌గానే రాజకీయ పార్టీలు చూస్తున్నాయని ఆరోపించారు.



మహదేవపూర్: దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీఓ నారాయణ



భూపాలపల్లి రూరల్: దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ అనిల్‌కుమార్



మొగుళ్లపల్లి: రంగాపూర్‌లో..

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

భూపాలపల్లి రూరల్: ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీతో పాటు ఆయా గ్రామాల్లో అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్ హాజరై దరఖాస్తులు స్వీకరించి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరూ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలోని మోరంచపల్లి గ్రామంలో చేపట్టిన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సతీష్ పర్యవేక్షించారు. రేషన్‌కార్డు లేని వారికి తొలుత కొత్తరేషన్ కార్డులు మంజూరు చేయాలని గ్రామసభలో పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్ మురళీధర్, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్‌చార్జ్ బేతి పృథ్వి, మోరంచపల్లి సర్పంచ్ లకిడె కమలబాయి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజాపాలన కార్యక్రమం మూడో రోజు కొనసాగింది. మండలంలోని చైన్‌పాక, జూకల్, తిర్మలాపూర్, ఏలేటి రామయ్యపల్లి, వరికోల్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలలో జెడ్పీ సీఈఓ ఎల్ విజయలక్ష్మీ పాల్గొన్నారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని కోరారు. ఏమైన లోటుపాట్లు ఉంటే వెంటనే లబ్ధిదారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, తహసీల్దార్ సుమన్, ఐబీ ఏఈ దిలీప్, పీఆర్ఏఈ రవి కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనిల్, వివిధ గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో శనివారం ప్రజాపాలన దరఖస్తుల స్వీకరణను కాటారం ఆర్డీఓ నారాయణ పరిశీలించారు. ఎవరికి కూడా డబ్బులు ఇవ్వరాదని ఉచితంగా దరఖాస్తు ఫారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



చిట్యాల: దరఖాస్తులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి

మండలంలోని మహదేవపూర్, ఎనుకపల్లి, బేగ్లూర్, అన్నారం, పల్గుల తదితర గ్రామల్లో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ అరుణ, తహసీల్దార్ లక్ష్మిరాజయ్య, సర్పంచ్ శ్రీపతిబాపు, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం మూడో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సునీత మాట్లాడుతూ.. మండలంలో 2305 అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణవేణి, తహసీల్దార్ సునీత, ఎంపీఓ వీరస్వామి, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో నిర్వహిస్తున్న ఆరుగ్యారంటీల్లో భాగంగా కాళేశ్వరం గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను తహసీల్దార్ లక్ష్మీరాజయ్య శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

1389 దరఖాస్తుల స్వీకరణ

మల్హర్: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో అభ్యర్థుల నుంచి 1389 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మల్లంపల్లిలో 15, కొండంపేటలో 55, దుబ్బపేటలో 3, చిన్నతూండ్లలో 55, ఇప్పలపల్లిలో 32, అడ్వాలపల్లిలో 42, తాడిచర్ల 582, ఎడ్లపల్లి 119, కొయ్యూరులో 110, వల్లెకుంటలో 291, పెదతూండ్లలో 85 అభ్యర్థుల నుండి అధికారులు వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అవినాష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ నరసింహమూర్తి, అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లిగోరిలో బారులుదీరిన జనాలు

మహాముత్తారం: మండలంలోని ఐదు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. శనివారం నిమ్మగూడెంలో ఎంపీడీఓ ఆంజనేయులు, స్తంభంపల్లి పీపీలో పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, జీలపల్లిలో తహసీల్దార్ డీ.శ్రీనివాసరావు, నర్సింగపూర్‌లో పీఆర్ఏఈ రమేష్, స్తంభంపల్లి పీకేలో ఏఓ కే.సతీష్‌లు సీఎం సందేశాన్ని వివరించి దరఖాస్తులు స్వీకరించారు. భూపాలపల్లి ఈడీఎస్సీకార్పోరేషన్ వెంకటేశ్వర్‌రావు ములుగుపల్లి, స్తంభంపల్లి, నిమ్మగూడెం గ్రామాలను సందర్శించారు.



మహాముత్తారంలో..



వల్లెకుంటలో దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ రమేష్

కొనసాగుతున్న ప్రజాపాలన

రేగొండ: మండలంలోని రూపిరెడ్డిపల్లి, దమ్మన్నపేట, రాయపల్లి, దుంపిల్లపల్లి గ్రామ పంచాయితీలతో పాటు మొత్తం 25 పంచాయతీల్లో ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులను శనివారం అధికారులు స్వీకరించారు. 25 గ్రామాల్లో 3614 మంది నుంచి దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ సురేందర్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు దుంపిల్లపల్లి గ్రామంలోని ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను భూపాలపల్లి ఏఎస్పీ నరేష్ కుమార్ పరిశీలించారు.



కాళేశ్వరం: దరఖాస్తులు స్వీకరణను పరిశీలిస్తున్న తహసీల్దార్



మొగుళ్లపల్లి: ముల్కలపల్లిలో..



భూపాలపల్లి రూరల్: మోరంచపల్లిలో..

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న ఎస్సై అభినవ్

కాటారం: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ఎస్సై అభినవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు వాహనదారులకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల పేరిట వాహనదారులు మద్యం సేవించి రోడ్డుపైకి రావద్దని తెలిపారు. నిరంతరం రహదారులపై పో లీసుల పర్యావేక్షణ కొనసాగుతుందన్నారు. మద్యం తాగి రోడ్లపై వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. యువత విచ్చలవి డిగా మద్యం మత్తులో వాహనాలు నడిపి జీవితా లను అర్థాంతరం చేసుకోవద్దని సూచించారు.

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

టేకుమట్ల: నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై గట్ల సుధాకర్ కోరారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు(ఆదివారం) డిసెంబర్ 31 సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఎవరూ మద్యం తాగి వాహనాలు నడుపరాదని, కుటుంబ సభ్యులతో ఇంట్లోనే జరుపుకోవాలని సూచించారు. అలాగే వాహనాలపై విధించిన చలాన్‌లపై ప్రభుత్వం రాయితీ కల్పించిందని కావున రాయితీ చలాన్‌లను చెల్లించాలని కోరారు.

మహదేవపూర్: పలిమెల, మహదేవపూర్ మండలాల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ కిరణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 31న అర్ధరాత్రి యువకుల తాగి ద్విచక్రవాహనాలు నడిపినచో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

హాస్టల్ తనిఖీ



మల్హర్: మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌ను జెడ్పీటీసీ అయిత కొమల రాజిరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ హాస్టల్ వసతులపై విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో సమస్యల ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. ప్రిన్స్‌పాల్ వెంకటేష్, వైస్ ఎంపీపీ స్వరూప రాజయ్య, సర్పంచ్ స్వరూప బాపు, శ్రీనివాస్, సమ్మయ్య ఉన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సంస్థ సభ్యులు విద్యార్థులతో కేక్ కట్ చేయించి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ సభ్యులు మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కోసం సంస్థ ద్వారా పలు రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేలా వారితో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరిపినట్లు తెలిపారు. పేద విద్యార్థులకు సహకరించేందుకు యువతీ యువకులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు కొట్టె సతీశ్, కడారి విక్రమ్, ఆదిత్యారావు, పున్నం సతీశ్, పవన్, బన్నీ, బబ్బులు, సీఆర్పీఎఫ్ జవాన్ మనోహర్, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, నర్సయ్య, రాములు, గీత, విద్యార్థులు పాల్గొన్నారు.



బ్యాగ్స్ అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

వ్యసనాలకు దూరంగా ఉండాలి

భూపాలపల్లి అర్బన్: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటు సన్మార్గంలో నడుచుకోవాలని స్థానిక సీఐ రాంనర్సింహారెడ్డి విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల కళాశాలలో విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, డ్రగ్స్ గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా గంజాయి అమ్మితే ఉపేక్షించేది లేదని, కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాలపై యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, అకౌంట్‌కు సంబంధించిన ఓటీపీ, పిన్, ఇతర సమాచారం ఇవ్వద్దన్నారు. ఎస్సైలు శ్రీలత, శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ రాంనర్సింహారెడ్డి

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిట్యాల: మండలంలోని చింతకుంటరామయ్యపల్లి గ్రామానికి చెందిన బుట్టి కొమురయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య శనివారం పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర ఈసీ సభ్యుడు కొటగిరి సతీష్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు దుంద్ర కుమార్ యాదవ్, జిల్లా ప్రచార కారదర్శి గాలి సుధాకర్ యాదవ్, మండల అధ్యక్షుడు ఉయ్యాల రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీపతి రమేష్, నాయకులు క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ కుసు జగదీశ్ తమ్ముడు జయప్రకాశ్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క పరామర్శించారు. ఈ మేరకు శనివారం జయప్రకాశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట పార్టీ నాయకులు ఉన్నారు.



చిట్యాల: పరామర్శిస్తున్న భద్రయ్య

కార్మికులు సభ్యత్వ కార్డులు కలిగి ఉండాలి

వెంకటాపురం(ఎం): తాటి చెట్టు ఎక్కే ప్రతి కల్లు గీతా కార్మికుడు సభ్యత్వ కార్డులు కలిగి ఉండాలని ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పాలంపేటలో నూతనంగా తాటిచెట్టు ఎక్కుతున్న 35మంది గీతాకార్మికులకు టాడి ట్యాపింగ్ టెస్టింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కల్లుగీతా వృత్తి ప్రమాదకరమైనదని, చెట్టు ఎక్కే సమయంలో గీతాకార్మికులు ఫోన్‌లో మాట్లాడవద్దని సూచించారు. సభ్యత్వ కార్డులు కలిగి ఉన్నవారికే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందుతాయని వెల్లడించారు. కల్లుగీతా కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, నాయకులు పొన్నం సంతోష్, కారుపోతుల సత్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

ఏటూరునాగారం: మండలంలోని చెల్పాక గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్టీ, ఎస్సీలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని సర్పంచ్ చింత సుమతి రమేష్ పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను గోవిందరావుపేటలో కలిసి శనివారం వినతిపత్రం సమర్పించారు. అలాగే వేముల కుంట చెరువు, చెల్పాక పెద్దచెరువు, రాళ్లకుంట చెరువులకు మరమ్మతులు చేసి పొలాల్లోకి కాంక్రీట్‌తో కాల్వ నిర్మించాలని, లక్ష్మీదేవర, పోశమ్మ, రామాలయం, బన్నాజీబంధంలో సమ్మక్క సారలమ్మ ఆలయాల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. బన్నాజీబంధం అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు స్థానంలో నూతన భవనం నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని వేడుకున్నారు.

కన్నెపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కన్నెపల్లి(మెట్‌పల్లి) పంచాయతీ శివారు పంట భూముల్లో విద్యుత్ స్తంభాలకు అమర్చిన ఇందిర జలప్రభకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. శనివారం ఎన్పీడీసీఎల్ లైన్ ఇన్‌స్పెక్టర్ రంగు సదానందం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్సై లక్ష్మణ్‌రావు, ఫోరెన్సిక్ అధికారులతో విచారణ చేపడుతున్నారు. చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్ 16వాట్స్ కెపాసిటీ కాగా, అందవులోని కాపర్ వైర్ రూ.10వేల వరకు ఉంటుందని, అసలు ట్రాన్స్‌ఫర్మర్ ధర రూ. 80–90వేల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు.



పరిశీలిస్తున్న ఎస్సై లక్ష్మణ్‌రావు

నిత్యావసర సరుకుల పంపిణీ

భూపాలపల్లి రూరల్/టేకుమట్ల: ఆగస్టులో కురిసిన అతి భారీ వర్షాలకు భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి, టేకుమట్ల మండలంలోని కుందనపల్లి, చిట్యాల మండలం వెంచరామి గ్రామాల్లోని దాదాపు 520 మంది ముంపు బాధితులకు శనివారం నెస్లే, జేసీఐ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రఘునాథరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా జేసీఐ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు ఇన్‌చార్జ్ విశ్వేశర్‌రావు మాట్లాడారు. దేశవ్యాప్తంగా పేదలకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. విపత్తుల సమయాలలో కలిగే అవసరాలను తీర్చడానికి నెస్లే ఇండియా వరు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యుడు న్యాయవ్యాది చల్లూరి మధు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువనసుందర్, సర్పంచ్ కమల బాయి, నెస్టేట్ ఇండియా కార్పొరేట్ మేనేజర్ వసీం అహమ్మద్, జేసీఐ హైదరాబాద్ చాలంజర్స్ ప్రెసిడెంట్ శ్రీయ, రవిచంద్ర, సత్యవాణి, హైదరాబాద్ చాలంజర్స్ పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న సభ్యులు

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

మొగుళ్లపల్లి: సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని చిట్యాల సీఐ వేణుచందర్ అన్నారు. ఎస్పీ కిరణ్‌ఖరే ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని ఎంజీపీ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో గంజాయి మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వేణుచందర్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, డ్రగ్స్ గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మితే ఉపేక్షించేది లేదని కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ వేణుచందర్